క్లుప్తంగా

ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

నంద్యాల(న్యూటౌన్): అఖిల భారత యువ జన సమాఖ్య (ఏఐవైఎఫ్) 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సీపీఐ కార్యాలయ ఆవరణలో ఏఐవైఎఫ్ మాజీ నాయకులు కె.ప్రసాద్ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. బాబాఫకృద్దీన్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాముడు, శ్రీనివాసులు, ధనుంజయ, విష్ణు, సురేష్, కార్తీక్, ప్రదీప్, రవి, వెంకటేష్ పాల్గొన్నారు.

మలేరియా పరీక్షలు సకాలంలో నిర్వహించాలి



మాట్లాడుతున్న డీఎంఅండ్‌హెచ్‌వో

నంద్యాల టౌన్: అనారోగ్య లక్షణాలతో ఇబ్బంది పడుతున్న వారికి మలేరియా టెస్టులను సకాలంలో నిర్వహించి వివరాలను ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలని జిల్లా వైద్యారోగ్యాధికారి డాక్టర్ వెంకటరమణ ఆదేశించారు. శుక్రవారం స్థానిక సర్వజన ఆసుపత్రిలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా మలేరియా అధికారి కామేశ్వరరావు ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కామేశ్వరరావు మాట్లాడుతూ నెలవారీ ల్యాబ్ రికార్డులను సక్రమంగా నిర్వహించి రిపోర్టులను అధికారులకు అందజేయాలని చెప్పారు. అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ శారదాబాయి, సహాయ మలేరియా అధికారి జి.వరప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న ట్రాన్స్‌కో ఏఈ గురప్ప

ఉయ్యాలవాడ : ఎండతీవ్రత రోజు రోజుకు పెరుగుతుంది. గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ సూచించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రఘురాం ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా గ్రామ పంచాయతీల వారీగా కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో మంచినీటి సమస్యపై చర్చ నిర్వహించారు. ప్రస్తుతం కుందూనదిలో నీరు ప్రవహిస్తుందని, మరో 10 రోజుల వరకు నీటి సమస్య ఉండదని కార్యదర్శులు చెప్పారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుని ప్రణాళికను రూపొందించుకుని నీటి సరఫరా ఉన్నప్పుడే నీటి నిల్వలు ఏర్పాటు చేసుకోవాలని ఈఓపీఆర్డీ మహేంద్రారెడ్డి సూచించారు. అనంతరం విద్యుత్, విద్య, వైద్య ఆరోగ్యం, పశు వైద్యం, ఉపాధి, పాడుపు, హౌసింగ్, ఐసీడీఎస్ తదితర శాఖల అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం



విద్యార్థినికి మొమెంటో, ప్రశంసా పత్రం అంజేస్తున్న దృశ్యం

నంద్యాల(వ్యవసాయం): స్థానిక శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలోని భవనంలో పది, ఇంటర్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను శుక్రవారం మొమెంటో, ప్రశంసా పత్రం అందజేసి సన్మానించారు. నంద్యాల వాసవి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాశి వాసు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు. బైసాని రామ శేషు, అడ్డగాళ్ళ మధుసూదన్ రావు, నారాయణ, మిరియాల రామ్ ప్రసాద్ పాల్గొన్నారు.

గంజాయి కనిపించకుండా చేస్తాం

బొమ్మలసత్రం: అధికారంలోకి వస్తే వంద రోజుల్లో రాష్ట్రంలో గంజాయి కనిపించకుండా చేస్తామని టీడీపీ నేత నారా లోకేశ్ అన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలో ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండీ ఫరూక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యువగళం కార్యక్రమానికి లోకేశ్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో సోలార్ పార్క్, ఓర్వకల్లు ఎయిర్ పోర్టు బాబు హయాంలో వచ్చినవేనన్నారు. టీడీపీ వస్తే రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. తనపై 27 కేసులు నమోదు చేశారని, అయినా భయపడే ప్రసక్తే లేదన్నారు.

జై జైగన్.. అంటూ యువకుల నినాదాలు

యువగళం కార్యక్రమంలో నారా లోకేశ్ మాట్లాడుతున్న సమయంలో కొందరు యువకులు జై..జగన్.. అంటూ నినాదాలు చేశారు. దీంతో టీడీపీ నాయకులు వారిని బయటకు పంపారు. ఊహించని పరిణామంతో లోకేశ్ అవాక్కయ్యారు.

బాబును నమ్మితే భవిష్యత్ చీకటి

బొమ్మలసత్రం: చంద్రబాబు నాయుడు మాటలను నమ్మితే భవిష్యత్ చీకటిమయమవుతుందని నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 28వ వార్డులో కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి ఆధ్వర్యంలో పోచా బ్రహ్మానందరెడ్డి కుమారుడు పోచా జనార్దన్‌రెడ్డితో కలిసి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు అపద్దపు హామీల అమలు నీటి మీద రాతలని, ప్రజలు ఆయనను విశ్వసించరన్నారు. ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి నేటి వరకూ 28వ వార్డులో పలు అభివృద్ధి పనులు చేసి చూపించామన్నారు. సీసీ రోడ్లు, కాల్వల నిర్మాణానికి రూ.1.09 కోట్లు, మంచినీటి సరఫరాకు రూ.44.80 లక్షలు సంక్షేమ పథకాల ద్వారా రూ.21.94 కోట్లు లబ్ధి చేకూర్చామని వివరించారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా, రాష్ట్ర బెస్త సంఘ, డైరెక్టర్ చంద్రశేఖర్, ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళా రెడ్డి, నాయకులు రత్నబాబు చౌదరి, నాగేశ్వరరెడ్డి, మాణిక్యరాజు, చాణక్యరాజు, మహేష్, జయచంద్ర, ప్రసాద్, ప్రభుదాస్, రామాంజనేయులు, ఖాద్రి, వంశీ, ప్రసాద్, చిన్నబాబు, సూరి, శేషసాయి, యూసూఫ్, ఆనంద్, కిశోర కిరణ్, మనోహర్, మస్తాన్, దాసు, గపూర్, బాషా, రమణ, నాగరాజు, శ్రీనివాసరెడ్డి, లడ్డు, ఏసు, రాజు పాల్గొన్నారు.



గోస్పాడులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీ పోచా, ఎమ్మెల్యే శిల్పా రవి



ఫ్యాన్‌గుర్తును చూపుతున్న ఎమ్మెల్యే శిల్పా రవి



గోస్పాడులో ప్రచారం చేస్తున్న శిల్పా రెడ్డి



28వ వార్డులో ఎమ్మెల్యే శిల్పా రవికి స్వాగతం పలుకుతున్న స్థానికులు

నంద్యాల(అర్బన్): రాష్ట్రంలో వీస్తున్న ఫ్యాన్ గాలి ప్రభంజనానికి మిగిలిన పార్టీలు తుడిచిపెట్టుకుపోవడం ఖాయమని నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డిలు పేర్కొన్నారు. మండలంలోని పాండురంగాపురం గ్రామంలో శుక్రవారం సాయంత్రం మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పురుషోత్తమరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అప్పిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, పున్నారెడ్డి, సుబ్బారెడ్డి, రవీంద్రారెడ్డి, శేషిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కల్లూరు రామలింగారెడ్డి, ఎంపీపీ ప్రభాకర్ పాల్గొన్నారు.

గోస్పాడు: ప్రజాసంక్షేమానికి ఓటు వేయాలని శిల్పా రెడ్డి కోరారు. మండల కేంద్రం గోస్పాడులో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు శిల్పారవి, పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అశోక్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.



ముత్యాలపాడులో కరపత్రాన్ని చూపుతున్న ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి



బోడెమ్మనూరులో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న సిద్ధార్థరెడ్డి



మహిళను ఓటు అభ్యర్థిస్తున్న గంగుల అవంతికారెడ్డి

చాగలమర్రి: ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డిని గెలిపించాలని ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని పెద్ద బోదనం, మద్దూరు, చాగలమర్రి, పెద్ద వంగలి, చింతలచెరువు, గొడిగనూరు, ముత్యాలపాడు గ్రామాల్లో పర్యటించి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎన్నికలు పూర్తయ్యేంత వరకు కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పోరాడి పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డి, షేక్ బాబులాల్, శేషురమేష్, యామా నర్సమ్మ, ముడియం శివమ్మ, ఛీపాటి సంజీవరాయుడు, పత్తి నారాయణ, ఎద్దుల లక్ష్మీరెడ్డి, సోహెల్, జబ్బార్, ముల్లా రఫీ, దస్తగిరి, యర్రం పుల్లయ్య, ప్రసాద్, చిన్ననాయుడు, మద్దూరు షరీఫ్, జమాల్‌వలి, శివ, యామా బాలకృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, ఓబుల్‌రెడ్డి, రమణారెడ్డి, మస్తాన్‌రెడ్డి, హనుమంతురెడ్డి, గణపతిరెడ్డి, బచ్చు సుబ్రహ్మణ్యం, సుమన్, చంద్రశేఖర్‌రెడ్డి, పగిడాల బాబు, వి.షరీఫ్, జాబీర్, వరికూటి సుబ్బారాయుడు, రహీమాన్, చాంద్‌బాష, జింకల దస్తగిరి పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ : ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, నాయకుడు సిద్ధార్థరెడ్డి ఓటర్లను కోరారు. శుక్రవారం మండలంలోని బోడెమ్మనూరు, పుచ్చకాయలపల్లె గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పోచా రాధాకృష్ణారెడ్డి, పోచా వెంకటరెడ్డి, మార్తుల పెద్దపుల్లారెడ్డి, చిన్నపుల్లారెడ్డి, కాకనూరు గురివిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, కర్నాటి రామకృష్ణారెడ్డి, ముసాని శివానందరెడ్డి, లాలమ్మ గారి హుసేని, బావిరెడ్డి తిరుపతిరెడ్డి, వీరారెడ్డి, పల్లె సుబ్బారెడ్డి, గగ్గెర వెంకటేశ్వర్లు, గొల్ల జగదీశ్వరి, మేకల ఓబులేస్, కొట్టాల భాస్కర్ రెడ్డి, దండే పార్థసారథిరెడ్డి, చెన్నూరు భాస్కర్‌రెడ్డి, బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ: గంగుల అవంతికా రెడ్డి శుక్రవారం బాచెపల్లి, బాచెపల్లి తండాలో, విజయ డెయిరీ చైర్మన్ ఎస్వీ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు గంగుల సుదర్శన్‌రెడ్డి పట్టణంలోని ఎస్వీ నగర్, లింగందిన్నె రోడ్డులో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి, నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి.. ప్రచారం చేస్తున్న ఎస్వీ జగన్, గంగుల సుదర్శన్‌రెడ్డి

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



రాంపల్లెలో పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి



డీ.కొట్టాలలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ వర్గీయులు



పార్టీలో చేరిన 21వ వార్డు టీడీపీ నాయకులు

చాగలమర్రి: మండలంలోని రాంపల్లె గ్రామంలో మాజి ఎంపీపీ రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, భూమా కిశోర్‌రెడ్డి, రాంనాథ్‌రెడ్డి సమక్షంలో 15 కుటుంబాలు టీడీపీని వీడి శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. నందీశ్వరరెడ్డి, శంకర్‌రెడ్డి, నాగేశ్వరరావు, సుదర్శన్‌రెడ్డి ఉన్నారు.

రుద్రవరం: మండలంలోని డీ.కొట్టాలలో టీడీపీకి చెందిన రఘురామిరెడ్డి,పగిడాల వీరారెడ్డి, పిక్కిలి సూరి, మంగళి నారాయణ, నరేష్, నరసింహ,ఎర్రం నరసింహారెడ్డి,పిక్కిలి దస్తగిరితో పాటు మరికొందరు భూమా కిశోర్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. అలాగే మండల కేంద్రంలో టీడీపీ వర్గీయులు మాజీ వైస్ ప్రసిడెంట్ రెడ్డిపల్లె మాబు,వలి,శుద్దపల్లె బాష,ఆలి,మాబ్బాషా, ఎస్.దస్తగిరి, రెడ్డిపల్లె రఫి, షరీఫ్, ఆశా, జమాల్ బాషా, వెంకటమ్మ పార్టీలో చేరారు. గంధం భాస్కర్‌రెడ్డి,అంబటి మహేశ్వర్‌రెడ్డి,భూమా వీరభద్రారెడ్డి,నరసింహ యాదవ్,ఓఏ గఫూర్ సాహెబ్ ఉన్నారు.



రుద్రవరంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ వర్గీయులతో భూమా కిశోర్‌రెడ్డి

బొమ్మలసత్రం: పట్టణంలోని 21వ వార్డుకు చెందిన టీడీపీ నాయకులు చిన్నసుబ్బరాయుడు, సుధాకర్, మధు, కుషి, రామాంజి, కేశవ, ఆనంద్, తిరుపతి, బాలు, కళ్యాణ్, యాకోబ్‌తో పాటు 70 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ నాయకులు రాజారామ్, మాజీ కౌన్సిలర్ అనిల్ అమృతరాజ్ ఆధ్వర్యంలో, అలాగే.. పుసులూరు గ్రామ టీడీపీ నాయకులు భావనవసి సురేష్, పార్థసారధి, నాగేంద్ర, సుదర్శనం, అనిల్‌రాజు, దస్తగిరి, బాలతిమ్మయ్యతో పాటు 50 కుటుంబాలు సిద్ధం శివరాం, కుమ్మరి ప్రసాద్, జగన్‌ప్రసాద్ ఆధ్వర్యంలో శిల్పా మోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరాయి.



పార్టీలో చేరిన పుసులూరు టీడీపీ నాయకులు



జగనన్నను గెలిపించేందుకు మేం సిద్ధం అంటున్న వనికినిదిన్నె మహిళలు

ఫ్యాక్షన్ వద్దు.. అభివృద్ధే ముద్దు

శిరివెళ్ల: ఐదేళ్లుగా ఆళ్లగడ్డ నియోజకవర్గం ప్రశాంతంగా ఉందని, దాన్ని చెడగొట్టాలని టీడీపీ నాయకులు కోరుకుంటున్నారని, ఫ్యాక్షన్‌కు కాలం చెల్లిందని, జనం అభివృద్ధిని కోరుకుంటున్నారని, సంక్షేమాభివృద్ధికి మారుపేరైన వైఎస్సార్‌సీపీని మళ్లీ గెలిపించి, అభివృద్ధిని కొనసాగించుకుందామని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వనికినిదిన్నె, జీనేపల్లె, పార్వతీపురం, బీవీఎస్ నగర్, రాజనగరం, గాంధీనగరం, గుంప్రమాన్‌దిన్నె, యర్రగుంట్ల, వెంకటాపురం, కామినేనిపల్లె, వీరారెడ్డిపల్లె, యర్రగుంట్లలో ప్రచారంలో భాగంగా రోడ్‌షో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యేకు సంఘీభావం ప్రకటించారు. స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజలతో ఆయా ప్రాంతాలు కిటకిటలాడాయి. ఆయన మాట్లాడుతూ టీడీపీ పాలనలో రోడ్లు అధ్వాన్నంగా ఉండేవని, తాము అధికారంలోకి రాగానే 99 శాతం గ్రామాలకు రోడ్లు వేయించానన్నారు. చివరకు మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఊరికి కూడా నేనే రోడ్డు వేయించానన్నారు. రూ.3 కోట్లతో యర్రగుంట్ల, వనికినిదిన్నె, జీనేపల్లె, పార్వతీపురం రోడ్డు పూర్తి చేయించానని చెప్పారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎంపీగా పోచా బ్రహ్మానందారెడ్డిని, ఎమ్మెల్యేగా తనను తిరిగి గెలిపించాలని ప్రజలను కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు ఇందూరి ప్రతాపరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బి.అబ్దుల్ సలాం, జెడ్పీ వైస్ చైర్మన్ దిల్షాద్ బేగం, ఎంపీపీ నాయక్ వసీం, చీమల అనూష, సాలరాజు, సర్పంచులు తలారి రామలక్ష్మీమ్మ, రాజారెడ్డి, రఘునాథరెడ్డి, జానకమ్మ, కందుల మల్లేశ్వరి, మేర్వ చిన్న నరసింహారెడ్డి, మందాల శివారెడ్డి, దూదేకుల ఉశేనిబీ, వంకదార సుబ్బ సత్యనారాయణశ్రేష్టి, చింతకుంట ,శేషిరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, తిరుపతిరెడ్డి, రమణారెడ్డి, చిన్న ఉశేని రెడ్డి, నరసింహారెడ్డి, లాయర్ సుబ్బయ్య, రాజారెడ్డి, మేర్వ రఘునాథరెడ్డి, ఆనందరెడ్డి పాల్గొన్నారు.



వలంటీర్లతో పింఛన్ పంపిణీ చేయించాలని ఎమ్మెల్యేకు గాంధీనగరం మహిళల విన్నపం



యర్రగుంట్లలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల



ఆలమూరులో ప్రచారం చేస్తున్న మనోహర్‌రెడ్డి



భర్త గెలుపు కోసం ప్రచారం చేస్తున్న గంగుల సారికారెడ్డి



నాగిని రవిసింగారెడ్డిని ఆప్యాయంగా పలకరిస్తున్న వృద్ధురాలు

రుద్రవరం: ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని గంగుల సారికా రెడ్డి, పుట్టాలమ్మ క్షేత్ర చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. శుక్రవారం ఉదయం ఆలమూరు, ఆలమూరు తిప్ప మీద, సాయంత్రం హరినగరం గ్రామాల్లో ఇంటింటా తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు. సర్పంచు లక్ష్మీదేవి,ఎంపీటీసీ మీరాంబి,నాయకులు పాణ్యం చంద్ర, నాగేష్,సుబ్బరావు, బాలయ్య, శూలంప్రభాకర్, రహీం, అన్సర్, ఉశేని, బాషా, ఈశ్వరయ్య, వెంకటస్వామి, జయరాముడు, కొల్లం పుల్లయ్య, మధు, గోపిరెడ్డి పుల్లారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి శీలయ్య, ప్రసాదరెడ్డి, హరి నారాయణ, వినోద్, బాలీశ్వరెడ్డి, కేసీ నరసింహులు, నాగముని ఉన్నారు.

బొమ్మలసత్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రజా సంక్షేమం సాధ్యమని నాగిని రవి సింగారెడ్డి అన్నారు. పట్టణంలోని 39వ వార్డు కౌన్సిలర్ వెంకటలక్ష్మి, ఇన్‌చార్జ్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ధరణిరెడ్డితో కలిసి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. ఆషిఫ్, దాదా, ఖలందర్, ఫైరోజ్, బాషా, చాంద్‌బాషా, ఖలీల్, హుసేన్‌సా, కాజు, మోహిన్, సర్దార్, వెంకటనారాయణ, సుబ్రహ్మణ్యం, రఫి పాల్గొన్నారు.

➡ పట్టణంలోని 8వ వార్డులో కౌన్సిలర్ తౌహిద్ ఆధ్వర్యంలో నాగిని రవి సింగిరెడ్డి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. రియాజ్, మహేష్, జైలన్, ఆర్టీసి వలి బాషా, నూర, ఫరూక్, చికెన్ అన్వర్,నాయబ్ రసూల్, మణికంఠ, ఖాజా ఖాన్ పాల్గొన్నారు.

నంద్యాల(అర్బన్): ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కోటేష్ మాదిగ కోరారు. శుక్రవారం మహిళా నాయకురాళ్లతో కలిసి మండలంలోని వెంకటేశ్వరపురం, చాపిరేవుల, పాండురంగాపురం, బాపూజీనగర్, హైస్కూల్ కొట్టాల గ్రామాల్లోని మాదిగవాడల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సుధాకర్, రాదమ్మ, రాణి, సులోచన పాల్గొన్నారు.

గోస్పాడు: ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిని మరోసారి ఆదరించాలని మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి సతీమణి రమాదేవి కోరారు. మండలంలోని రాయపాడు, ఎస్.కూలూరు గ్రామాల్లో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. యాసం రామేశ్వరమ్మ, యాసం రామసుబ్బారెడ్డి, పెద్ద వెంకటసుబ్బారెడ్డి, కూలూరు ప్రసాద్, సూర్యప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న కోటేష్ మాదిగ



ప్రచారం చేస్తున్న రమాదేవి

పండుటాకులకు ప్రాణసంకటం

ఆళ్లగడ్డ/నంద్యాల(సిటీ)/నంద్యాల(అర్బన్)/(న్యూటౌన్): పింఛన్ల సొమ్ము బ్యాంక్‌ల నుంచి డ్రా చేసుకునేందుకు వృద్ధుల అవస్థలు వర్ణనాతీతం. ఖాతాలు మనుగడలో లేక పోవడం, నగదు నిల్వ ఉండకపోవడంతో బ్యాంక్ సిబ్బంది సూచనలతో వారికి ఏం చేయాలో అర్థం కాక దిక్కులు చూస్తున్నారు. ఉదయం నుంచే ఆయా బ్యాంక్‌లు లబ్ధిదారులతో నిండిపోతున్నాయి. చంద్రబాబు చేసిన వికృత క్రీడకు తాము బలయ్యామని, మా ఉసురు తగలకుండా పోతుందా.. ఇంత ఇబ్బందులు పెడుతున్నాడంటూ మండిపడటం కనిపించింది. ఎండకు తాళలేక, సుదూర ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలకోర్చి బ్యాంకులకు వస్తున్నారు. జగన్ సమయంలో ఒకటో తేదీనే తెల్లవారుజామునే వలంటీర్ ఇంటికొచ్చి సొమ్ము చేతికిచ్చేవారని, ఐదేళ్లలో తమను ఏనాడు ఇబ్బంది పెట్టలేదని, రెండు నెలల నుంచి నరకం చూపుతున్నారని, ఈయన గెలిస్తే తాము ఇంకెన్ని అవస్థలు పడాలో నంటూ పలువురు నిట్టూర్చారు.



నా పింఛన్ ఏ అకౌంట్‌లో జమ అయిందో చెప్పు.. ఆళ్లగడ్డలో బిజినెస్ కరస్పాండెంట్‌ను కోరుతున్న వృద్ధురాలు



ఆలమూరులో పింఛన్ కోసం కుళ్లాయమ్మను బైక్‌పై తీసుకెళ్తున్న గ్రామస్తుడు



నూనెపల్లె ఎస్‌బీఐలో గుమిగూడిన లబ్ధిదారులు

నడవలేను.. ఎలా తెచ్చుకోవాలయ్యా



ఈనెల పింఛన్ సచివాలయం వద్ద ఇస్తున్నారేమోనని కిలోమీటర్ల దూరం ఉన్న సచివాలయానికి అవస్థలు పడుతూ వచ్చా. నడకకు కాళ్లు సహకరించడం లేదు. ఇద్దరు ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయగా ఉన్న ఒక్కగానొక్క కొడుకు అనారోగ్యంతో ఉన్నాడు. విధిలేని పరిస్థితుల్లో స్వయంగా సచివాలయం వద్దకు రాగా పింఛన్ బ్యాంకుల్లో ఇస్తున్నారంటే తిరిగి వస్తున్నా. చంద్రబాబు నిర్వాకం వల్ల మా లాంటోళ్లకు కష్టాలు వచ్చాయి. ఆయాసానికి మందులు తీసుకుందామంటే చేతిలో చిల్లిగవ్వ లేక అవస్థలు పడుతున్నా.

- దూదేకుల గుండమ్మ, కానాల

పింఛనే ఆధారం



జగనన్న ప్రభుత్వం నెలకు ఇస్తున్న రూ.3వేల పింఛన్‌తోనే గడుపుతున్నా. ఈనెల పింఛన్ కోసం సచివాలయ సిబ్బంది బ్యాంకుకు వెళ్లమంటే పుస్తకం రన్నింగ్‌లో లేదన్నారు. రెండు మూడు రోజుల ఆగి రమ్మంటే శుక్రవారం నూనెపల్లె బ్యాంకుకు వస్తే ఇంకా పడలేదని చెప్పారు. ఐదేళ్లలో మేము ఎక్కడ ఉంటే అక్కడికి వచ్చి వలంటీర్లు పింఛన్ ఇచ్చారు. రెండు నెలల నుంచి మమ్ముల్ని చాలా ఇబ్బందులు పెడుతున్నారు. చంద్రబాబుకు వృద్ధుల ఉసురు తగిలి తీరుతుంది.

- నల్లబోతుల పుల్లమ్మ, చాబోలు, నంద్యాల(మం)

టీడీపీ, జనసేనను నమ్మొద్దు

నంద్యాల(అర్బన్): అధికారంలోకి వస్తే సీఏఏ అమలు చేస్తామని చెప్పిన బీజేపీతో కలిసి నడుస్తున్న టీడీపీ, జనసేన పార్టీలను ముస్లిం సంఘాలు నమ్మరాదని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యూనిస్ తెలిపారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేయడమే కాకుండా ముస్లింలకు పౌరసత్వం లేకుండా చేస్తారన్నారు. మతతత్వ పార్టీలకు మద్దతు ఇచ్చి మోసపోవద్దని సూచించారు.